**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:04.05.2026** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. పశ్చిమ బెంగాల్, అసోం లో బిజెపి, పుదుచ్చేరి లో ఎన్ డి ఎ, తమిళనాడులో టివికె పార్టీ, కేరళంలో కాంగ్రెస్ కూటమి అధికారం దిశగా దూసుకెళ్తున్నాయి.
2. హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చిస్తున్నారు.
3. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న రైతు వారోత్సవాలను వికారాబాద్ జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు.
4. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి చెంపపెట్టు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు.

...........................................................

**ఎన్నికలు**

దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు తుది దశకు చేరుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభంజనం సృష్టిస్తుండగా, తమిళనాడులో నటుడు విజయ్ పార్టీ సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. బెంగాల్‌లో 293 స్థానాలకు గాను బీజేపీ 191కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉండి, భారీ విజయం దిశగా దూసుకెళ్తోంది. టీఎంసీ

ప్రస్తుతం 85 స్థానాలకే పరిమితమైంది. తమిళనాడులో రాజకీయ చిత్రం పూర్తిగా మారిపోయింది. రాజకీయ అరంగేట్రం చేసిన నటుడు విజయ్ నేతృత్వంలోని TVK పార్టీ 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంతో అతిపెద్ద పార్టీగా అవతరించబోతోంది. అధికార DMK కేవలం 50 పైచిలుకు స్థానాలకే పరిమితం కాగా, AIADMK 44 స్థానాల్లో పోటీ ఇస్తోంది.

కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని UDF స్పష్టమైన మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకోనుంది. అస్సాంలో బీజేపీ కూటమి వరుసగా మూడోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటోంది. అటు పుదుచ్చేరిలో కూడా ఎన్.రంగస్వామి నేతృత్వంలోని NDA కూటమి అధికారం దిశగా సాగుతోంది. మరోవైపు.. ఏడు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ గుజరాత్, త్రిపుర, నాగాలాండ్‌లలో విజయం సాధించగా, కర్ణాటకలో కాంగ్రెస్ ఒక స్థానాన్ని గెలుచుకుంది.

......డెస్క్

**కేబినెట్**

హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరుగుతోంది. పలు కీలక అంశాలపై ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తున్నారు. ప్రధానంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం, ఎల్లంపల్లికి నీటి తరలింపునకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనే అవకాశం ఉంది. ......డెస్క్

**వికారాబాద్ – రైతు వారోత్సవాలు**

వికారాబాద్ జిల్లా తాండూర్ లో ఈ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రైతు వారోత్సవాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు పండించిన వివిధ రకాల పండ్లు, ధాన్యాలు, వాణిజ్య పంటలను స్టాళ్ల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల క్రయ విక్రయాలకు తోడ్పడే "టీజీ ఆర్గానిక్" యాప్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ......

**బైట్.. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

......పిటిసి, వికారాబాద్

**రాంచందర్ రావు**

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమికి చెంపపెట్టు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు విమర్శించారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో వివిధ రంగాల నిపుణులు, మైనారిటీ నేతలు బీజేపీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అస్సాంలో అవినీతి రహిత పాలన వల్లే మూడోసారి అధికారం దక్కించుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

.......HYD -PTC

**లక్ష్మణ్**

ఐదు రాష్ట్రాల ఫలితాలతో దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో ఈ రోజు నేతలు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారన్నారు.

....HYD -PTC

**డంప్ యార్డ్**

ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యాంటీ జవహర్ నగర్ డంప్ యార్డ్ JAC నేతలు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ DCC అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, JAC కన్వీనర్ శంకర్ నారాయణ్ తదితరులు ఉన్నారు. జవహర్ నగర్ డంప్ యార్డును తరలించాలని JAC నాయకులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

.....హైదరాబాద్

**MEGA JOB MELA**

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు ఖమ్మంలో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.........

**బైట్........**

.......PTC, khammam

**రైతు వారోత్సవాలు**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా రైతు వారోత్సవాల్లో ములుగు జిల్లా ఏటూరునాగారంలో రైతు వేదిక నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ప్రభుత్వం సూచించిన అంశాలను కూలంకషంగా వివరించారు.

**BYTE - వేణుగోపాల్,**

........పిటిసి, ములుగు

**ఆకాశవాణి**

ఆకాశవాణి రేడియోలో ప్రసారమైన నాటికలు, కార్యక్రమాలు తన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషించాయని వనపర్తి జిల్లా, పీపనగండ్లమండలం,కల్వరాల గ్రామానికి చెందిన జాయిని శ్రీహరి ఆచారి చెప్పారు. ఆకాశవాణి 90 ఏళ్ళ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ :జాయిని శ్రీహరి ఆచారి,వనపర్తి జిల్లా**

.......పిటిసి, వనపర్తి జిల్లా

**వాతావరణం**

రాష్ట్రంలో ఈరోజు అక్కడక్కడ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు,

మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలియజేసింది. అలాగే, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలలో అక్కడక్కడ వడ గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. వచ్చే ఐదు రోజుల పాటు ఇదే వాతావరణం ఉండొచ్చని యెల్లో అలర్ట్ జారీచేసింది.

.......పీఎన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో రేపు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించనున్నారు. గంభీరావుపేటలో 'బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్' కంప్రెసెడ్ బయో గ్యాస్ ప్లాంట్‌కు భూమిపూజ చేస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే పరిశీలించారు.

.....పిటిసి, రాజన్న సిరిసిల్ల

**జగిత్యాల జిల్లా**

రైతుల సమస్యలను పరిష్కరించాలని, వడ్ల కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా, పూడూర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని, ముఖ్యమంత్రి స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

.......పిటిసి, జగిత్యాల

**హన్మకొండ – రైతు మేళా**

హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో రేపటినుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న మెగా రైతు మేళాకు కావలసిన ఏర్పాట్లు చేయాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులకు ఉపయోగపడేలా ఈ మేళాను నిర్వహించాలన్నారు.

......పిటిసి, హన్మకొండ

**అంగన్వాడి కేంద్రాలు**

5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లల ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ సూచించారు. అలాంటి పిల్లలను అంగన్వాడీ కేంద్రాల సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు.

......పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**నేలల సంరక్షణ**

సాగులో నేలల సంరక్షణ, ఎరువుల వినియోగం కీలకమని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు. ఈ రోజు తాడూరు గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సహకార శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

.....పిటిసి, రాజన్న సిరిసిల్లా